# తండ్రిమనసు

కొలను వేంకట దుర్గాప్రసా



"ఇంతవరకు చదివిన చదువు చాలు. నువ్వేం చదివి ఉద్యోగాలు చెయ్యక్కర్లా! వూళ్లేలక్కర్లా — ముందా పుస్తకాలు అక్కడ పెట్టు. ఈ చాకిరి అంతా ఎవడు చేస్తాడు నీ మొగుడు?.....నే జెయ్యలే నమ్మా!" కాంతమ్మ పెద్ద పెట్టున అరిచింది.

ఆ అరుపులకు సుజాత భయపడింది. కళ్లు నీళ్లతో నింపుకుంది. శరీరం చెమటపోసింది. వస్తున్న దుఃఖానికి ముక్కు వణికింది. కన్నీళ్లు తుడుచుకుంటూ పుస్తకాలు టేబిల్‌మీద పెట్టేసింది. వాటివంక దీనంగా చూసింది ఒకసారి. బడి, బడిలో పిల్లలూమాస్టార్లూ మంచి మార్కులూ......అన్నీ ఒక్కసారిగా గుర్తుకొచ్చాయి సుజాతకు. కళ్లు తుడుచుకొని నిలబడిపోయింది.

తండ్రి చంద్రయ్య ఇదంతా గమనిస్తూనే ఉన్నాడు. కానీ ఏం పలకలేదు. కండువా భుజంమీద వేసుకొని బయటికి నడిచాడు.

అలా మవునంగా వెళ్లిపోతున్న తండ్రి వంక వో క్షణం చూసింది. బాధకి దుఃఖం పెల్లుబికింది. కానీ, పిన్ని— సవతి తల్లి—కనపడగానే దుఃఖాన్ని మింగింది— ఈశ్వరుడు గరళాన్ని మింగినట్టు.

"అలా నుంచున్నావేం మొద్దల్లే ? ముందు బట్టలుతుకు—బండెడున్నాయి. నువ్వలా పుస్తకాలు పుచ్చుకొని దొరసానిలా చదవడానికెళితే నేను ఈ పనులన్నీ ఏలా చేయాలంట? చస్తున్నా ఒక్కదాన్ని. నీకేం వేళకి తినడం తెల్సు—ముందుకదులు!" హుంకరించింది కాంతమ్మ.

సుజాత అలాగే ప్రాణంలేనిదానిలా వినసాగింది కాంతమ్మ అరుపులు. హుంకరించగానే బెదిరి కదిలింది.

మూలనున్న బట్టలకేసి చూసింది. అన్నీ తీసి నీళ్లలో నానేసింది—సబ్బు పెట్టింది.

"ఛీ! వెధవ బ్రతుకు. తిట్టుతినని రోజులేదు తన జీవితంలో. రోజూ అన్ని పనులూ చేసే బడికెళుతున్నా పిన్నికెందుకు తన మీద కోపం? తెల్లవారు జామునే లేచి అన్ని పనులూ ముగించి— పిన్నికి యే ఇబ్బంది కలగకుండా తను బడికెళుతుంది. తన చదువు గురించి పిన్ని ఇంతకాలం అభ్యంతరం చెప్పలేదు. కానీ ఇవాల్టికి ఆ చదువుక్కూడా స్వస్తి చెప్పవలసి వచ్చింది.....ఈపాటికి తను బళ్లో ఉండేది. భవాని వెళ్లేఉంటుంది బడికి. ఇప్పుడు ఎస్సెల్సీ చదువుతోంది. తను కూడా ఎస్సెల్సీలో ఉండేదే! కానీ నాన్న పిన్నిని చేసుకున్న సంవత్సరం బడి మానేయవలసి వచ్చింది. అప్పుడు తన ఆరోగ్యం దెబ్బతింది. లేకపోతే తనూ భవాని క్లాసులో కూర్చుని ఉండేది!"

పదిహేనేళ్ల సుజాత ఆలోచిస్తూనే బట్టలు ఉతకసాగింది. ఆ ఉదయం బాధతో నిండిపోయింది బడి మానేయవలసి వచ్చినందుకు.

'ఇలా బడి మానేయాల్సి వచ్చినదాని బాధ కంటే నాన్న మవునమే తనకు బాధగా వుంది. అమ్మవుంటే ఇలా జరిగేదా?....... అమ్మా?!......'

ఒక్కసారి సుజాత హృదయం 'అమ్మా' అని అరిచింది. ఎక్కడో దీరంగా నిదురిస్తున్న అమ్మకు వినపడలేదు సుజాత పిలుపు.

'అమ్మవుంటే తను ఈనాడు బడి మానేయవలసి వచ్చేదికాదు......ఆరోజు..... తనకి అప్పుడు ఐదేళ్లే అయినా అమ్మ మాటలు ఇంకా జ్ఞాపకం ఉన్నాయి. ఆరోజు అమ్మ తనని ఒళ్లో కూర్చో

పెట్టుకుంది. హృదయానికి హత్తుకుంది అమ్మ చల్లటి హృదయంలో తను ముడుచుకొంది.

"అమ్మాయిని డాక్టర్ చదివిద్దాం. నేనెలాగూ చదువుకోలేదు. దాన్నన్నా చదివిస్తాను......ఏమండీ?......." నవ్వుతున్న నాన్నకేసి చూసింది అమ్మ.

"ఏం బాగా చదువుకుంటావా మరి? రోజూ బడి కెళ్ళాలి. నేను పంతులుగారితో చెప్తాను. ఆయన చాలా మంచివారు. నువ్వు రోజూ పెందరాళే లేచి, శుభ్రంగా స్నానం చేసి బట్టలేసుకొని బడికెళ్ళాలి. అలా నువ్వు రోజూ వెళితే నీకు రేపు కొత్త బట్టలు కుట్టి పెడతా. ఏమ్మా! ఏం వెళతావా?" అమ్మ తనని గడ్డం పుచ్చుకొని అడిగింది. తను తలూపగానే హృదయానికి మళ్ళా హత్తుకుంది.

మరో సంఘటన.

"అమ్మా! నాకు తెలుగులో డెబ్బై మార్కులు వచ్చాయి. మిగతావాటిల్లో కూడా బాగా వచ్చాయి" తను అమ్మతో పరుగెత్తుకుంటూ వెళ్లి చెప్పింది. అమ్మ ఎత్తుకుంది తనని.

తర్వాత కాస్సేపటికి మాష్టారుకూడా వచ్చారు. "అమ్మాయి ఫస్టుగా చదువుతోందమ్మా. ఈ సంవత్సరం కాగానే హైస్కూల్లో చేర్పిద్దాం. పట్నం పోవలసిన పనిలేదు. ఈ సంవత్సరం హైస్కూలు మొదలు పెడతారు" అన్నారు.

నాన్న నవ్వాడు. అంతా విని తనని ఎత్తుకున్నాడు. తన కళ్లమీద ముద్దు పెట్టుకున్నాడు. "అలా చదువుకోవాలి మరి" నాన్న కూడా గుండెలకు అదుముకున్నాడు.

కానీ, తర్వాత కొన్ని రోజులకు?

అమ్మకి చిన్న జ్వరం వచ్చింది. మూడో రోజుకు ఎక్కువైపోయింది. అమ్మ మంచంలో ప్రక్కనే కూర్చుంది తను. అమ్మకి ఏదో, బాధగావుంది మనస్సులో.

"అమ్మా!" పిల్చింది తను.

"తల్లీ!" కన్నీళ్లు పెట్టుకొంది అమ్మ.

"వూరుకో రంగా—వూరుకో, నీకేం భయంలేదు. తగ్గుతుంది" నాన్న బొంగురు కంఠంతోనే అమ్మతో చెప్పాడు.

అమ్మ అదోలా నవ్వింది.

ఆ గదంతా మందు సీసాలతో నిండిపోయింది. అంతా మందువాసన.

మరో రెండురోజులకి అమ్మ చెప్పింది నాన్నతో. అప్పుడు అమ్మ కళ్ళల్లో నిండా నీళ్ళున్నాయి.

"నాకు తెల్సు......నేను బ్రతకను..... ఏమండీ! పాపని బాగా చూసుకుంటారు కదూ? బాగా చదివిస్తారుకదూ?"

అమ్మ కళల్లో నీళ్లు గబ గబా బయటికి ప్రవహించాయి.

"వూరుకో రంగా! అలా భయపడకు! కాసేపు మాట్లాడకు. నీ ప్రాణానికేం భయంలేదు రంగా!" నాన్న ఎందుకో ఏడ్చాడు.

డాక్టర్ వచ్చాడు. మామూలుగా మందు లిచ్చాడు.

నాన్న డాక్టర్ వంక దీనంగాచూసాడు.

"తెల వారితే ఏ సంగతి చెప్పగలను!" డాక్టర్ మాటలు వినపడ్డాయి నాకు.

అమ్మ మత్తుగా నిద్ర పోతోంది—ఇంజక్షన్‌వల .

"డాక్టర్‌గారూ! ఎలాగైనా నా రంగని కాపాడండి! ఈ పాపని తల్లిలేనిదాన్ని చేయకండి. మీ కెంత డబ్బు కావాలన్నా ఇస్తాను......డాక్టర్‌గారూ!" నాన్న డాక్టర్ చేతులు పట్టుకొన్నాడు. తను అమ్మమంచం దగ్గరేవుండి అంతా చూస్తోంది.

నేను దేవుడ్నికాదు అన్నట్టు డాక్టర్ అదోలా చూసి వెళ్లిపోయాడు.

ఇంటినిండా బంధువులు. పెళ్లికొచ్చినంత జనం వచ్చారు.

అమ్మ మొహంమీద ముంగురులు చిరుగాలికి ఎగురుతున్నాయి. అవి ఏమిటో సైగ చేస్తున్నాయి. తెల్లటి దుప్పటి అమ్మ గుండెల వరకు కప్పబడి వుంది.

బాబాయి తనని బయటికి తీసుకొచ్చాడు ఎత్తుకొని. బాబాయి తన మొహంలోకి చూసి గుండెలకు హత్తుకున్నాడు. తన మెడ తడిసింది.

తెల్లవారింది.

తెల్లటి దుప్పటి అమ్మ మొహంవరకు కప్పేసివుంది. నాన్న గుండెలవిసేట్టు ఏడుస్తున్నాడు. అప్పటికి తను అర్థం చేసుకో కలిగింది. తనూ ఏడ్చింది.

ఆరోజు అంతా ఏడుస్తూనేఉన్నారు.

"ఏమిటే ఆలోచిస్తున్నావ్? బట్టలకు సబ్బెట్టి, అలా గుడ్డిదానిలా గాల్లోకి చూస్తూ కూర్చున్నావేం?" కాంతమ్మ సుజాత దగ్గరగా వచ్చి అరిచింది.

సుజాత ఆలోచనల మేడ కూలిపోయింది.

* * *

తర్వాత—

పలువురి బలవంతాన చంద్రయ్య రెండో పెళ్లి చేసుకోక తప్పలేదు.

చంద్రయ్య జీవితంలోకి కాంతమ్మ ప్రవేశించింది. కానీ రంగరూపంతో నిండిన అతని హృదయం కాంతమ్మ ఎడల ఉదాసీనత చూపించింది.

రోజూ పొలం వెళ్లేవాడు. పొలం పనులు చూసుకొనేవాడు. సుజాతకు దగ్గరుండి అన్నీ కనుక్కునేవాడు. కాంతమ్మకి కోపం మిన్నంటింది. ఆ ఉదాసీనత భరించలేకపోయింది. కాంతమ్మ తల్లితండ్రులు తమ కూతురి బాధచూసి కుమిలిపోయారు.

వో పండుగరోజున చంద్రయ్యవద్దనుకుంటూనే అత్తవారింటికి వెళ్ళాడు. అక్కడ మూడు రోజులున్నాడు.

కొన్ని రోజులకే చంద్రయ్య మారిపోయాడు. సుజాత బాగోగులు అతను పట్టించుకోడం మానేసాడు. కారణం లేకుండానే తమ్ముడు నారాయణతో ఘర్షణ పడ్డాడు.


అన్న పరిస్థితిచూసి నారాయణ ఆశ్చర్యపోయాడు. ఈ వింత మార్పు అతన్ని కృంగదీసింది. సుజాత భవిష్యత్తు ఏమిటి? అనే ప్రశ్న అతనిలో చెలరేగింది.

అన్నతో ఘర్షణపడ్డరోజు నారాయణ ఎంతో బాధపడ్డాడు. ఆరోజురాత్రల్లా నిద్ర పట్టలేదు. 'అన్నయ్య ఎలా మారిపోయాడు' అన్నదే అతని ప్రశ్న.

'మీ పిచ్చిగానీ, బావగారు మారడంలో ఆశ్చర్యం ఏమీలేదు. ఆయనకు మందు పెట్టారు' పార్వతి అంది.


భార్య మాటలు విని నారాయణ నిశ్చేష్టుడయ్యాడు.

* * *



నందిగోల్డు కవరింగ్ వర్క్సు
చిలకలపూడి, మచిలీపట్నం-2. ఇండియా.




నిర్మల
ఆయుర్వేదిక్ టాయిలెట్ సబ్బు

అన్నిచర్మవ్యాధులను పోగొట్టి
చర్మమును ఆరోగ్యము గాను,
పరిశుభ్రముగాను వుంచును
తయారుచేయువారు:
నిర్మల కెమికల్స్, కొచ్చిన్-2.

ఏజంట్లు: ప్రగతి ఏజన్సీస్, విజయవాడ—1.



అలసటా? నాకు లేదు!

నిజం. రోజంతా నేను శ్రమించినమాట నిజం.
ఇంటికి తిరిగివచ్చేటప్పుడు క్రిక్కిరిసివున్న బస్సులో నిలబడినానుకూడా.
ఇంటికి చేరేసరికి అలిసిపోయాను. కానీ, ఇప్పుడు అలసటలేదు.
ఉత్సాహమిచ్చే ఓవోమాల్టీన్ ఒక కప్పు త్రాగగానే అలసటంతా తీరిపోయి
ఉత్తేజం కలిగించింది. కొత్తగా పరిపుష్టికరం చేయబడిన శక్తిప్రదాయిని ఓవోమాల్టీన్
కుటుంబంలో అందరికీ సమపాళ్ల కలిగిన పోషకాహార పానీయం.
ఓవోమాల్టీన్

ఉత్పత్తిదారులు:
ఫుడ్స్ ఫ్యాట్స్ & ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
తాడేపల్లిగూడెం, ఆంధ్ర ప్రదేశ్
సేల్స్ అడ్మినిస్ట్రేషన్:
115.బి, నేతాజీ సుభాష్ చంద్రబోస్ రోడ్, మద్రాసు-1
EP FFP 13 TEL


# తండ్రిమనసు

సుజాత పూర్తిగా బడికి వెళ్ళడం మానేసింది. ఇంటి పని చెయ్యడంతోనే మునిగిపోయింది. ఈ పనులు అన్నీ చేయటానికి ఈ ఇరవై నాలుగు గంటలు చాలవు" అప్పుడప్పుడు అనిపించేది సుజాతకు.

నారాయణ అన్నయ్య ఇంటి ప్రక్కనే ఉంటున్నాడు. మరీ దగ్గరిగా ఉండడంవల్ల సుజాత పరిస్థితి గమనిస్తూనే ఉన్నాడు. పార్వతి కూడా చూస్తుండేది.

"చూడు పార్వతి! కన్నకూతురుకు చదువు చెప్పించడం మాన్పించి తన బావమరిదికి చదువు చెప్పిస్తున్నాడు. పోనీ వాడైనా చదువుతున్నాడా సవ్యంగా అంటే అదీ లేదు. మొన్నీ మధ్య తెల్సింది వాడికి అన్నీ చెడ్డ అలవాట్లేనట. తాగుతాడట! నలుగురు స్నేహితులతోను కలిసి రూములో పేకాట ఆడ్డం. ఇదీ పట్నంలో ఆయనగారి చదువు. మరి అన్నయ్యకు ఇది తెల్సో తెలియదో కానీ ఆయన మాత్రం నెలనెలా డబ్బు ఎక్కువగానే పంపుతున్నాడు. ఇదంతా ఈ వదినగారి ప్రోత్సాహమే. ఏమైనా తమ్ముడు కదా!"

పార్వతి వింటూ ఉండిపోయింది.

"నా బాధల్లా ఒక్కటే పార్వతి! సుజాత చదువు మాన్పించేయడమే. రంగ వదిన ఏమనేదో తెల్సా? సుజాతను డాక్టర్ దుస్తుల్లో చూడాలని వుంది అనేది. అన్నయ్య సరే అలాగే చదివిస్తాను డాక్టర్ కోర్సు' అనేవాడు. ఆ మాటలన్నీ ఈరోజు ఏమయ్యాయి? రోజూ సుజాతను చూస్తూనే ఉన్నాంకదా! సరైనబట్టలు లేవు. ఆస్థి లేక మాడుతున్నారా? కన్నకూతురికి ఏమేం కావాలో కూడా అన్నయ్య బొత్తిగా పట్టించుకోడం లేదు. ఇలా ఎంతకాలం? నేను సుజాత బాధ చూళ్ళేను పార్వతీ. ఆ తిట్లూ, దెబ్బలు, ఛీ ఛీ! ఆవిడ అసలు మనిషేనా? ఏమనాలి." నారాయణ ఆవేశంగా అన్నాడు.

పార్వతి మెల్లగా అంది "ఊరుకోండి! ఆవిడ వినగల్దు. అసలే భరించలేం ఆవిడతో కయ్యం."

నారాయణ తగ్గాడు.

“ఇలా ఎంతకాలం లెండి. సుజాతకు పెళ్లీడు వచ్చింది. ఏదన్నా సంబంధం చూస్తే సరి. ఈ నరకం నుంచి తప్పుతుంటుంది.” పార్వతి మెల్లగా అంది.

నారాయణ ఆలోచించాడు.

‘అవును’ అన్నాడు మెల్లగా.

సుజాతకు మంచి సంబంధం చూడాలని నారాయణ అన్వేషిస్తున్నట్టు కాంతమ్మకు తెలియగానే అంతెత్తు లేచిపోయింది చంద్రయ్య మీద.

“పెళ్లి సంబంధం చూడ్డానికి ఈయు వెవరంట? ఇక్కడ అంతా చచ్చారనుకున్నాడా ఆయన? దానికేం పెళ్లి ప్రయత్నాలు చేయక్కర్లేదు. నా తమ్ముడున్నాడు. రాజా లాంటి సంబంధం. ఇంకా పరాయి సంబంధం దేనికి?—కట్నాలు దండుగ.” మనస్సులో కోర్కెను బయట పెట్టింది కాంతమ్మ.

చంద్రయ్య విన్నాడు. కానీ మౌనంగా ఉన్నాడు మామూలుగానే.

ఈ విషయం సుజాత గుండెల్లో రాయి పడ్డట్టయింది.

సుబ్బారావు మావయ్యతో తనకు పెళ్లా?

మావయ్య ఎటువంటివాడో నాన్నకి తెలీకపోయినా తనకు తెలీదూ? తాగుతాడు. ఆరోజున తాగే కదూ ఇంటికి వచ్చాడు. పైగా మావయ్య చదివేది ఏమిటో బాబాయి అంతా చెప్పాడు.

ఆ మావయ్యతోనేనా తనకు పెళ్లి?

అమ్మ చనిపోయినప్పుడు ఎంత ఏడ్చిందో, అంత ఏడ్చింది సుజాత.

కాంతమ్మ లేని సమయంలో సుజాత బాబాయి ఇంటికి వెళ్లింది.

“పిన్నీ!” బావురుమంది సుజాత పార్వతి ఒళ్లో తల దాచుకుంటూ పార్వతి కళ్లు చెమర్చాయి.

“ఊరుకో సుజాతా! బాబాయితో నేను చెబుతాను. ఆయనుండగా నీకేం భయం లేదు. విన్నలా ఆ తాగుబోతుకి కట్టబెడుతుంటే మేం చూస్తూ వూరుకుంటామా నీకేం భయంలేదు.”

సుజాతని ఓదార్చింది పార్వతి. తనకూ తెలుసు ఏమీ చెయ్యలేమని. కానీ సుజాతకు ధైర్యం చెప్పడానికోసం అలా అనక తప్పలేదు పార్వతికి.

ఆరాత్రి నారాయణకు ఇదంతా చెప్పింది. నారాయణకు ఏం చెయ్యాలో తోచలేదు. మౌనంగా ఉండిపోయాడు.

“ఏవండోయ్ మా తమ్ముడ్ని పరీక్షలు అయిపోయిన వెంటనే బయలుదేరి రమ్మని రాయండి. వాడి దగ్గర రావడానికి దారి ఖర్చులుండకపోవచ్చు.నోవంద మనీయార్డరు చేయండి.”

“ఎందుకు?” చంద్రయ్య అడిగాడు.

“అయ్యో!. ఎందుకేమిటండీ ? ముహూర్తాలు దగ్గర కొచ్చేస్తున్నాయి. మంచి రోజు చూసి రమ్మని మానాన్న రాశారు. పెళ్లి విషయం మాట్లాడ్డానికే. అందుకే ఇవాళ బయలుదేరా.” అంది కాంతమ్మ చంద్రయ్యను సూటిగ్గా చూస్తూ...

“ఏమిటి పలకరేం?” అంది.

“ఇవాళే వెళుతున్నావా?”

“అవును. ఏం?”

“ఏంలేదు—సరె వెళ్లు.” చంద్రయ్య అక్కడ్నించి లేచి వెళ్లిపోయాడు.

కాంతమ్మ ప్రయాణానికి సన్నదురాలయింది. చంద్రయ్య కాంతమ్మని తీసుకొని స్టేషన్‌కి వెళ్లాడు.

సుజాత గబగబా గదిలోకి పారిపోయింది. చీకటైనా లైటు వేయలేదు. అలా ఏడుస్తూ వుండిపోయింది.

* * *

“ఆవిడ వూరెళ్లింది” పార్వతి అంది భోజానికి కూర్చున్న నారాయణతో.

“దేనికి?” అడిగాడు.

“సుజాత పెళ్లి గురించే. బహుశా ముహూర్తం ఏర్పాట్లు గురించే ననుకుంటాను.” అంది.

నారాయణకి భోజనం సహించలేదు. మధ్యలో లేచి వెళ్ళిపోయాడు. పార్వతి బాధ పడింది.

నారాయణ వరండాలోకి వచ్చి ఆలోచించసాగాడు. ‘తనకూ అన్నయ్యకూ మాటలు పోయి రెండేళ్లు అవుతోంది. ఇప్పుడు సుజాత గురించి మాట్లాడితే ఆయన ఒప్పుకోడు. అసలే పట్టుదల మనిషి. ఇప్పుడీ విషయం ఆయనతో ప్రస్తావించడం వలన లాభం కనిపించదు. బహుశా తను కనిపించగానే ఆయన లేచిపోవచ్చు. తనతో మాట్లాడ్డానికి ఆయనకు బొత్తిగా ఇష్టంలేదు.

ఈ పెళ్లి విషయం ఆయనతో ప్రస్తావించడం ఒకవిధంగా సుజాతకు అన్యాయం చేసినట్టు అవుతుంది. ఆయన పట్టుదలగా తన బావమరిదికి ఇచ్చి చెసేయొచ్చు. కానీ ఈ విషయం పరిష్కరించే మార్గం ఏమిటి? ఈ పెళ్లి ఎలా ఆగుతుంది?

నారాయణ బుర్ర వేడెక్కిపోయింది.

పార్వతి నారాయణ పరిస్థితి గమనించింది.

నారాయణ భార్య వంక చూసాడు.

“పార్వతీ! ఈ పెళ్లి విషయం మీ బావగారితో మాట్లాడగలవా?” అన్నాడు హఠాత్తుగా.

“బావగారితోనా? నేనా?” ఆశ్చర్యంతో అంది.

“అవును పార్వతి! నువ్వే వెళ్లాలి. నేను వెళితే, మా మధ్య మాటలు కుదరవు. ఆయన పట్టుదల మనిషి. నీకు తెల్సుగా. ఆవిడ ఎలాగూ వూరు వెళ్లింది. ఆవిడ వచ్చేలోపులో మనం సుజాత పెళ్లి ప్రయత్నం ఆగేట్టు చేయాలి.” అన్నాడు.

సుజాత అన్నం పెట్టింది తండ్రికి. తిని లేచాడు. సుజాత అన్ని కడిగి తన గదిలోకి వెళ్లింది. లైటు ఆర్పేసింది. చంద్రయ్య దొడ్లో మంచం వాల్చుకున్నాడు. వెల్లకిలా పడుకొని ఆకాశం వంక చూస్తూ వుండిపోయాడు.

అడుగుల చప్పుడయింది.

“సుజాతా!” అన్నాడు చంద్రయ్య. కూతుర్ని అంత లాలిత్యంగా పిలవడం చూసి తనకు తానే ఆశ్చర్యపడ్డాడు చంద్రయ్య.

“నేను బావగారూ?” అంది పార్వతి.

చంద్రయ్య గభాల్న మంచమీంచి లేచి కూర్చున్నాడు. ఎదురుగా దూరంగా పార్వతి నుంచొనుంది.

“నువ్వా పార్వతీ!” అన్నాడు. అతని గొంతుక అదోలా ధ్వనించింది.

పార్వతి మాట్లాడలేదు. ఎలా మొదలు పెట్టాలో తెలియలేదు. చాలాసేపు మౌనంగా ఉండిపోయింది.

చంద్రయ్య గమనించాడు.

"సుజాత పెళ్లి గురించేనా?" అదోలా నవ్వాడు చంద్రయ్య.

పార్వతి ఆశ్చర్యపోలేదు.

"నాకు తెల్సు పార్వతీ. నారాయణకి ఈ పెళ్లి ఇష్టం లేదని తెల్సు. వాడి బాధ నాకు తెల్సు. కానీ నాతో మాట్లాడడు. వాడికున్న పట్టుదల నాకేవీ లేంది?" చంద్రయ్య గొంతులో బాధ ధ్వనించింది.

"ఇంకో విషయం - పార్వతీ! సుజాతకు ఈ పెళ్లి జరగదు." అన్నాడు.

పార్వతికి ఆశ్చర్యంతో మాట రాలేదు.

"సుబ్బారావు ఎలాంటి వాడో మొన్న పెళ్లినపుడు కనిపెట్టాను. ఒట్టి తాగుబోతు వెధవగా మారాడు. మత్తులో నన్నే గమ


ముచ్చటైన
ఉంగరాల జుత్తు రహస్యం




కాస్టొరాల్

మంచి సువాసనగల ఆముదం


ది కలకత్తా కెమికల్ కం. లి.
కలకత్తా-29.

EASF-171-63



రిపేరి ఖర్చులు
తగ్గవలెనంటె మైకో
ఫిల్టర్ ఇన్‌సర్ట్‌లనే
తప్పక ఉపయోగించండి

MICO




LICENCE BOSCH

మోటార్ ఇండస్ట్రీస్ కంపెని లిమిటెడ్ బెంగళూరు

ASP/MICO/41 TEL

అధికారము పొందిన మా ప్రతినిధులు : దుర్గా డీసిల్ హౌస్, గోపాలరెడ్డి రోడ్డు, విజయవాడ-2 * ఇన్‌డస్ట్రియల్ ఇంజనీయర్సు, 325, తంబుచెట్టి వీధి, మదరాసు-1 * నేషనల్ ఆటో అండ్ హార్డ్‌వేర్ స్టోర్సు, కాశీశ్వరరావు రోడ్డు, బకింగ్‌హామ్ పేట పోస్టు, విజయవాడ * పయనీయర్ ఆటోమొబైల్స్, ట్రంకు రోడ్డు, గుంటూరు-1 * ప్రిమియర్ ఏజన్సీస్, "దుర్గాభవన్" 141 రాష్ట్రపతి రోడ్డు, సికిందరాబాద్ * శ్రీ రామదాస్ మోటార్ ట్రాన్స్‌పోర్టు ప్రైవేట్ లిమిటెడ్, పోస్టు బాక్సు నెం. 42, సుభాష్ రోడ్డు, కాకినాడ * శ్రీ రామదాస్ మోటార్ ట్రాన్స్‌పోర్టు ప్రైవేట్ లిమిటెడ్, శివాలయం వీధి, బందర్ రోడ్డు, విజయవాడ-2 * శ్రీ రామదాస్ మోటార్ ట్రాన్స్‌పోర్టు ప్రైవేట్ లిమిటెడ్, పొదార్ రోడ్డు, వాల్తేరు రైల్వే స్టేషన్, విశాఖపట్టణము-4.



## పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవుచున్నది, మీ సరియైన చర్యను గురించియు మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ సరియైన చిరునామాయూ, వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ ఆగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, ఆకస్మాత్ ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1.25 పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు నా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనిఎడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTISHI (A. W. P.)
JULLUNDUR CITY.

# కొత్త చీటీలు

10000 నెలకి రూ 200 50 నెలలు

1000 నెలకి రూ 20 50 నెలలు

5000 నెలకి రూ 100 50 నెలలు

1250 నెలకి రూ 50 25 నెలలు

2500 నెలకి రూ 50 50 నెలలు

750 నెలకి రూ 30 25 నెలలు

1500 నెలకి రూ 30 50 నెలలు

500 నెలకి రూ 20 25 నెలలు

## మార్గదర్శి

చిట్ ఫండ్ ప్రయివేట్ లిమిటెడ్
అబిడ్ సెంటర్ హైదరాబాద్
ఫోన్: 46225.


## తండ్రి మనసు

నించలేదు. అటువంటి వాడికి నా కూతుర్ని ఇవ్వనా? అది జరగదు. సుజాతకి బంగారం లాంటి సంబంధం చేస్తాను. ఈ కాస్త ఆస్తి వాడి చదువు కోసం తగలేశాను. ఇకనైనా కళ్లు తెరిచాను. లేకపోతే నా సుజాత గతి ఏమయ్యుండేదో?" చంద్రయ్య కళ్లలో నీళ్లు కన్పించాయి పార్వతికి.

* * *

మూడోనాడు కాంతమ్మ దిగింది వూళ్లోకి.

"అమ్మయ్య! ముహూర్తం నిర్ణయించడం అయింది. వాడికి రమ్మని రాశారా? ఇవాళే రాయండి...మానాన్నగారు కట్నం పదివేలు మాత్రమే అడిగారు. సరే అనక తప్పిందిగాదు. అన్నట్టు మనియార్డరు పంపించారా?" అడిగింది కాంతమ్మ.

"లేదు."

"అయ్యో! సరేలెండి. ముందు ఉత్తరం రాయండి రమ్మని" బలవంతం చేసింది కాంతమ్మ కాయితం కలం చంద్రయ్యదగ్గరుంచింది.

"నాకే కనక చదువొచ్చుంటే నేనే రాసేదాన్ని. ఈపాటికి" నవ్వింది కాంతమ్మ.

చంద్రయ్య కాయితం మీద ఇలా మొదలెట్టాడు.

"సుబ్బారావుకి!

ఇంతకాలం నేను పన్నీటిని బూడిదలో పోస్తున్నానని తెల్సింది. నీ కోసం ఎంతో ఖర్చు చేశాను. కానీ నీ ప్రవర్తన ఈనాటికి తెల్సింది. ఇకనుంచి ఒకపైసా కూడా నువ్వు నా దగ్గర్నుంచి ఎదురు చూడకు.

సుజాతతో నీకు పెళ్లి కల్ల."

సంతకం పెట్టి ఉత్తరం మడిచాడు.

"ఏది చదవండి!" కాంతమ్మ అంది.

చంద్రయ్య మడత విప్పాడు మళ్లా.

"వద్దులెండి. మరీ ఆలస్యం అవుతుంది ఇలా తెండి." అని ఉత్తరాన్ని లాక్కుంది. కాంతమ్మ. తనే మడిచి కవర్లో పెట్టింది.

పాలేరును కేకవేసి పిల్చి ఆ కవర్ని ఇచ్చి "త్వరగా పోస్టు చేసిరా!...త్వరగా" నొక్కి చెప్పింది కాంతమ్మ. ఆవిడిచ్చిన పావలా కాసు కూడా ఆనందంగా అందుకున్నాడు ఆ పాలేరు. ●